క్లుప్తంగా

విద్యార్థులకు సన్మానం

తెలకపల్లి: మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు పదోతరగతిలో 100 శాతం ఉత్తీర్ణులయ్యారు. శ్రీవర్షిని 10.0 జీపీఏ సాధించి ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా బుధవారం నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఉదయ్‌కుమార్ శాంతినికేతన్ విద్యార్థినిని శ్రీవర్షినిని అభినందించారు.

అదేవిధంగా మండల కేంద్రంలోని సీఎల్ఆర్ విద్యాసంస్థ ఆర్‌జీరెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు సంతోషి, వరలక్ష్మీలు ప్రతిభకనబర్చారు. ఈ మేరకు డిప్యూటీ కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు విద్యార్థులను అభినందించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ రాజామహేందర్, డైరెక్టర్ రాజేందర్‌రెడ్డి, సుఖజీవన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రకాష్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రోడ్ షో

ఉప్పునుంతల: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ రోడ్ షో నిర్వహిస్తునట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కొనసాగుతున్న ఉచిత శిక్షణ

పెద్దకొత్తపల్లి: మండలంలోని కల్వకోల్‌లో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కొనసాగుతోందని సమితి అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తునట్లు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా లక్ష్మారెడ్డి

కల్వకుర్తిరూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ 39వ అధ్యక్షుడిగా పత్తుల లక్ష్మారెడ్డి బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా మహేష్, కోశాధికారిగా నర్సింహ, మొదటి, రెండో ఉపాధ్యక్షులుగా గోవర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, పీఆర్ఓగా పాషా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్‌లు చెన్నకిషన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రమేష్‌బాబు, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకర్ ఏర్పాటు

వెల్దండ: మండలంలోని బైరాపూర్‌లో ప్రజల దాహార్తి తీర్చేందుకు గ్రామానికి చెందిన నేరవేట్ల జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ఉచితంగా వాటర్ ట్యాంకర్‌ను ఏర్పాటు చేశారు. తాగునీటి కోసం గ్రామస్తులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నీటి సౌకర్యం కల్పించినట్లు దాత పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రమేష్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలి

తాడూరు: సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని దివ్యాంగుల సంఘం గౌరవ అధ్యక్షుడు నజీర్ అన్నారు. బుధవారం మండలంలోని గుంతకోడూరులో బుధవారం దివ్యాంగుల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడిగా సైదులు, కార్యదర్శిగా మేఘనాథ్‌నాయక్, ఉపాధ్యక్షుడిగా రాముడు, వెంకట్‌రెడ్డి, సైదులును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సమావేశంలో వికలాంగుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు దాసు, శ్రీశైలం పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

కొల్లాపూర్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్‌తో కలిసి సీఐ మహేష్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో ప్రవేశం కోసం దోస్త్ ద్వారా అడ్మిషన్లు పొందాలన్నారు. విద్యార్థులకు ఉచిత బస్‌పాసులు, ఉచిత స్టడీ మెటీరియల్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఉన్నారు.

ఉచిత కోచింగ్ ప్రారంభం

అచ్చంపేట రూరల్: ఉచిత సమ్మర్ కోచింగ్ సెంటర్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మాల ఉద్యోగుల ఐక్యవేదిక డివిజన్ అధ్యక్షుడు కల్ముల ఆంజనేయులు కోరారు. బుధవారం పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలోని మాల మహానాడు భవనంలో ఉచిత సమ్మర్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. స్పోకెన్ ఇంగ్లీష్, 10వ తరగతి విద్యార్థులకు గణితం, ఫిజికల్ సైన్స్‌పై కోచింగ్ ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఉద్యమ నాయకుడికి నివాళి

తెలకపల్లి: తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ప్లంబర్ వెంకటేష్‌గౌడ్ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా బుధవారం పలువురు ఆయన చిత్రపటానికి భవన నిర్మాణ కార్మికులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులకు రూ.18 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

బల్మూర్: మండలంలోని బాణాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు దుకాణంపై దాడి చేసి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని దుకాణం యాజమాని బాణవత్ భాస్కర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



అచ్చంపేటలో ..

అచ్చంపేట రూరల్: పట్టణంలో సీపీఎం, సీపీఐ, ఏఐఎస్ఎఫ్, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఆయా పార్టీల, కార్మిక సంఘాల జెండాలను ఆవిష్కరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దేశ్యానాయక్, మల్లేష్, వెంకటయ్య, రాములు, పర్వతాలు పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో

ఉప్పునుంతల: మండల కేంద్రంలో సీఐటీయూ, హమాలీ సంఘం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పోచమ్మ చౌరస్తా సమీపంలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. సీఐటీయూ మండల కార్యదర్శి చింతల నాగరాజు, చింతల నాగరాజు, హమాలీ సంఘం నాయకులు రీంబాబు, జహంగీర్, బాల్‌రాం, అర్జున్, బాలకృష్ణ, అంజనేయులు, సైదులు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



చారకొండ మండలం జూపల్లిలో..

చారకొండ: మండలంలోని జూపల్లిలో సీపీఎం గ్రామ కార్యదర్శి ఎల్క శ్రీను, మండల కేంద్రంలో 1104 యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్ నాయక్ ఎర్రజెండాను ఆవిష్కరించారు. పేదలకోసం ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు. కార్మికులు దేవేందర్, జంగయ్య, రామచంద్రి, లింగం, శేఖర్, మధు, రామదాసు, నిరంజన్, బాలు నాయక్, మహేష్,శేఖర్ రాజు తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని కల్వకోల్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సీపీఐ జెండాను ఆవిష్కరించారు. బాలస్వామి, యేసయ్య, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, కురుమయ్య, ఏఐటియుసి నాయకులు వెంకటస్వామి, కృష్ణయ్య పాల్గొన్నారు.



కల్వకోల్‌లో..



అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్: అమ్రాబాద్, వంకేశ్వరంలో సీఐటీయూ నాయకులు హాజరయ్యారు. అంతకు ముందు చికాగో కార్మిక మృత వీరులకు నివాళులర్పించారు. ఉపాధి కూలీలకు మజ్జిగ అందజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, సత్యం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా నాయకుడు కాశన్న జెండా ఆవిష్కరించి కార్మికులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. వెంకటస్వామి, ఎల్లయ్య, కే కాశన్న, రాఘవేందర్, పరుశరాములు పాల్గొన్నారు.



తాడూరులో..

బల్మూర్: మండల కేంద్రంలో సీపీఎం మండల కార్యదర్శి శంకర్‌నాయక్ హాజరై కార్మికుల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. లాల్‌అహ్మద్, ఆంజనేయులు, బాబర్, మాసయ్య, కార్మికులు పాల్గొన్నారు.



బల్మూర్‌లో..

కార్మికుల సంక్షేమానికి కృషి

కొల్లాపూర్: కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తానని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం కొల్లాపూర్‌లోని తన నివాసం వద్ద రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. మున్సిపల్ కార్మికులు, హమాలీలు, ప్రైవేటు వాహనాల డ్రైవర్లను ఆయన శాలువాలతో సత్కరించారు. కార్మికులతో కలిసి మంత్రి తనయుడు జూపల్లి అరుణ్ సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ దిశగా పాలకులు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, నాయకులు రహీంపాషా, నయూమ్, పసుపుల నర్సింహ్మా, ఖాదర్‌పాషా, రమేష్ తదితరులున్నారు.



కొల్లాపూర్‌లో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్: అంబేడ్కర్ చౌరస్తాలో, రాజాబంగ్లా ఎదుట సీపీఐ, ఏఐటీయూసీ జెండాలను ఎస్ఎండీ ఫయాజ్, కిరణ్‌కుమార్‌లు ఎగురవేశారు. శివవర్మ, ఈశ్వర్‌లు, మధుసూదన్ ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్: మండలంలోని ముక్కిడిగుండంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మేడేను ఘనంగా నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్మికులను సన్మానించారు. రాజమౌళి, ప్రకాష్‌యాదవ్, ధర్మ, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



పాలెంలో మేడే వేడుకల్లో పాల్గొన్న గ్రామ పంచాయతీ కార్మికులు

బిజినేపల్లి: తిమ్మాజీపేట, బిజినేపల్లి మండలాల పరిధిలోని కార్మికులు బుధవారం ఘనంగా మేడే వేడుకలు నిర్వహించుకున్నారు. కమ్యూనిస్టు పార్టీ, సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించి మేడేను నిర్వహించుకున్నారు.

పెంట్లవెల్లి: పాతబస్టాండ్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. దేవసహాయం, శివ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో..



వెల్దండలో

వెల్దండ: మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో 1104 యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బంగారి, నాయకులు విజేందర్, లక్ష్మణ్‌నాయక్, నాగేందర్, యాదయ్య, నాగేష్, రాజు, నర్సిరెడ్డి, విజయ్ ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఎల్ఐసీ, ఆర్టీసీ డిపో, మహబూబ్‌నగర్ చౌరస్తా సీఐటీయూ కార్యాలయం వద్ద ప్రజా సంఘాలు సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఎర్రజెండాలను ఎగురవేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, శ్రీనివాసులు, బాల్‌రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.



కల్వకుర్తిలో..



కోడేరులో..

కోడేరు: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. మండల నాయకుడు రవి స్థానిక బస్టాండ్‌లో జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నరసింహ్మా, లక్ష్మయ్య, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



తెలకపల్లిలో..

తెలకపల్లి: మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో నిర్వహించిన ప్రపంచ కార్మిక దినోత్సవంలో అంగన్‌వాడీ వర్కర్స్ వెల్ఫేర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చంద్రకళ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గోపస్ లక్ష్మన్ హాజరయ్యారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొల్లాపూర్: డివిజన్ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో గురువారం సాయంత్రం 4:00 నుంచి 6:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ చంద్రశేఖర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సింగోటం 220 కేవీ సబ్‌స్టేషన్ లో మరమ్మతు, పలుచోట్ల చెట్ల కొమ్మలు తొలగిస్తునట్లు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కొల్లాపూర్, కోడేరు, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి మండలాల ప్రజలు సహకరించాలని కోరారు.

అధికారులకు విత్తన వివరాలు అందించాలి

బిజినేపల్లి: వానాకాలం సమీపిస్తున్న తరుణంలో ముందస్తుగా విత్తనాలు కొనుగోలు చేసే వ్యాపారులు వాటి వివరాలను వ్యవసాయశాఖ అధికారులకు తెలిపిన తర్వాతనే విక్రయించాలని ఏడీఏ రమేష్ బాబు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద విత్తన డీలర్లకు విత్తనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ గ్రామాల్లో విత్తన డీలర్లు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్ నుంచి గాని, కంపెనీ నుంచి మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తన, స్టాక్ వివరాలు తెలిపిన తర్వాతనే అమ్మాలన్నారు. నాణ్యత, పరిమాణాల కోసం నమూనాలు కూడా సేకరిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఓ నీతి, ఎస్ఐ నాగశేఖరరెడ్డి, విత్తల వర్తకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ నాగశేఖరరెడ్డి

మల్లు రవికి మద్దతుగా ప్రచారం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్‌రూరల్: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డా మల్లురవికి మద్దతుగా ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి బుధవారం ప్రచారం నిర్వహించారు. ఉయ్యాలవాడలో గడపగడప తిరిగి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో తాడూరు, తెలకపల్లి జెడ్పీటీసీలు రోహిణి, సుమిత్ర, వైస్ ఎంపీపీ నిర్మల, మాజీ జెడ్పీటీసీ కొండ మణెమ్మ, ఎన్నికల ఇన్‌చార్జ్ అనితారెడ్డి, కౌన్సిలర్‌లు శ్రీను, నిజాం, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: మండలంలోని మాధవరావుపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా దళిత దండు రాష్ట్ర అధ్యక్షుడు బచ్చలకూర బాల్ రాజు ఆధ్వర్యంఓల బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అచ్చంపేట రూరల్: బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీలకు ద్రోహం చేశాయని కాంగ్రెస్ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగ గిరివర్ధన్‌గౌడ్ ఆరోపించారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.

యువతి అదృశ్యం: కేసు నమోదు

బల్మూర్: మండలంలోని కొండనాగుల గ్రామానికి చెందిన ఓ యువతి అదృశ్యమైన ఘటనపై బుధవారం కేసు నమోదైంది. ఎస్ఐ బాల్‌రాజు వివరాల ప్రకారం గ్రామానికి చెందిన శైలజ (22) గత నెల 29న గ్రామంలోని టైలరు దుకాణంలో దుస్తులు కుట్టించుకునేందుకు వెళ్లింది. ఎంతకీ తిరిగి రాకపోవడంతో బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

వ్యక్తిపై దాడి ఘటనలో..

మండలంలోని మంగళకుంటపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్యపై అదే గ్రామానికి చెందిన బాలస్వామి మంగళవారం రాత్రి రాయితో దాడి చేసి గాయపర్చిన ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సీపీఎం కార్యాలయం సందర్శించిన మల్లురవి

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలోని సీపీఎం జిల్లా కార్యాలయాన్ని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా మల్లురవి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు మల్లురవికి స్వాగతం పలికారు. జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు మల్లురవికి మద్దతు ఇచ్చారు. బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. సీపీఎం నాయకులు ఆర్ శ్రీనివాసులు, కందికొండ గీత, అబ్దుల్లాఖాన్, కాశన్న, భాస్కర్, పాల్గొన్నారు.

ఘనంగా శంకరమ్మ జయంతి

కల్వకుర్తిరూరల్: భగవాన్ సత్యసాయిబాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని సత్యసాయి మందిరంలో బాలబాలికలకు వివిధ పద్యాలు, భజన పోటీలు నిర్వహించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కేసు నమోదు

ఉప్పునుంతల: మండల సరిహద్దులోని దుందుబీ వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం ఉప్పరిపల్లి సమీపంలో పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌ను తరలించారు. డ్రైవర్ పి వెంకటేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లెనిన్ తెలిపారు.

తెలకపల్లి: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టాక్టర్‌ను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని నడిగడ్డ గ్రామానికి చెందిన వడ్డెమాన్ జంగయ్య దుందుబి వాగునుంచి ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నాడు. మండల కేంద్రం శివారులోని పెట్రోల్‌బంక్ వద్ద ఇసుక టాక్టర్‌ను పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు


సెల్‌ఫోన్ల అప్పగింత

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు బుధవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో సీఐ నాగార్జున అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీఈఐఆర్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానంతో ట్రేస్ చేసి ఫోన్లను గుర్తించామన్నారు. ఎస్ఐ మాధవరెడ్డి, దావూద్, చిరంజీవి, నజీర్‌లు ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

కొల్లాపూర్: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రధాన న్యాయమూర్తి నడికొట్టు శ్రీనిధి అన్నారు. బుధవారం కోర్టు ఆవరణలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ న్యాయసేవలు, లోక్ అదాలత్ పై అవగాహన కల్పించారు. రాజీమార్గం ఉత్తమమైనది పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నె శ్రీహరి, న్యాయవాదులు శ్రీనివాసరావు, ఉపేందర్, బాలస్వామి, ఏపీపీ శిరీష ఉన్నారు.

కేంద్రమంత్రికి సన్మానం



కల్వకుర్తిరూరల్: కేంద్ర సమాచార, పశుసంవర్ధక శాఖ మంత్రి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ మురుగన్‌ను బుధవారం జిల్లా ఉపాధ్యక్షుడు నీరుకంటి రాఘవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రిని కలిశారు. కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, దుర్గప్రసాద్, నర్సింహ తదితరులు ఉన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

కొల్లాపూర్ రూరల్: హామీల అమలులో కాంగ్రెస్ విఫలం అయ్యిందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అంజనగిరి, ఎల్లూరు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలను కలిసి కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయా గ్రామాల్లో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండలంలోని అనంతసాగర్, గడ్డంపల్లి, కార్వంగ గ్రామాల్లో బుధవారం మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ఆదరించాలని కోరారు. ఆయన వెంట కోట్ల శ్రీనివాసులు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



అంజనగిరిలో కూలీలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కాంగ్రెస్‌లో చేరిక

లింగాల: మండలంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం అచ్చంపేటలో ఎమ్మెల్యే వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ చీర్ల మంజుల, మండల అధ్యక్షుడు సుధీర్‌గౌడ్, అంబట్‌పల్లి మాజీ సర్పంచ్ నాగ రవిశంకర్, సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజుగౌడ్, అంబట్‌పల్లి, కొత్తకుంటపల్లికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం..

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం అచ్చంపేటలోని ప్రాంతీయ ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ఉన్న రోగులతో వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు, వైద్య సిబ్బందితో మాట్లాడారు. పట్టణంలో వివాహిత మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.



కండువా వేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అంగన్‌వాడీ టీచర్ల నిరసన

తెలకపల్లి: అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆ సంఘం నాయకురాలు చంద్రకళ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో టీచర్లు జహీర్‌బేగం, ప్రభావతమ్మ, లక్ష్మీకాంతమ్మ, మాసమ్మ, రాంచంద్రమ్మ, అక్బరి, జ్యోతి, లక్ష్మి, ఇందిర, సువర్ణ పాల్గొన్నారు.

బీజేపీతోనే సుస్థిర పాలన

ఉప్పునుంతల: బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యమని ఆ పార్టీ అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా మండలంలోని మొల్గర, పెద్దాపూర్, మామిళ్లపల్లి, ఉప్పరిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నరేందర్‌రావు, సైదులు యాదవ్, శ్రీనునాయక్, రమేష్, సురేందర్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

బిజినేపల్లి: తిమ్మాజిపేట మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీపాచారి ఆధ్వర్యంలో ఎంపీ రాములు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కార్యకర్తలను దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

తాడూరు: మండల కేంద్రంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.



బీజేపీలో చేరిన నాయకులతో ఎంపీ రాములు

కొల్లాపూర్: పట్టణంలోని పలు వార్డుల్లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.

లింగాల: మండలంలోని అంబట్‌పల్లి, రాయవరం, కొత్తకుంటపల్లి, అప్పాయపల్లిలో జిల్లా నాయకులు వెంకటొస్వామి, మండల ఇన్‌చార్జ్ జానకమ్మ ఓటర్లను కలిసి బీజేపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. మండల అధ్యక్షుడు సలేశ్వరం, నాయకులు విష్ణు, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్: మండలంలోని లక్ష్మాపూర్(బీకే), ఉప్పునుంతల(బీకే), పదర మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా మండలాల అధ్యక్షులు మల్లేష్, రాజు, పాల్గొన్నారు.